

అనుకోకుండా నిన్న మా రామాన్ని కలుసుకున్నాను. చీఫ్ కోర్టులో కేసు వచ్చేస్తుందని జూనియర్ కృష్ణమూర్తి వచ్చి చెబితే పరిగెత్తుతూ రామాన్ని చూసి ఆగిపోయేను. రామం నాతోటి మాట్లాడతాడో లేదో అనిపించినా "ఏం రామం ఎప్పుడొచ్చావు" అన్నాను. రామం నన్ను చూసి చిన్నగానవ్వి "అప్పీయివాళే, క్లయింట్లతో వచ్చేను. క్రిమినల్ అప్పీలులే" అని వెనక హడావడి పడుతున్న కృష్ణమూర్తిని చూసి "బెంచి కేసు వుందల్లేవుంది. పోయిరా తరువాత చూస్తాను" అన్నాడు. "ఫర్వా లేదులే నిన్ను చూసి చాలా రోజులయింది, పద పోయి కాఫీ తాగుదాం—కృష్ణమూర్తీ నీవు పోయి నాకు వంట్లో బాగా లేదని చెప్పి వాయిదా తీసుకో" అని చెప్పి రామంతో యింటికొచ్చాను.

రామం కనబడితేఎన్నో మాట్లాడాలని అనుకొన్నాను. కాని నా బాధ, అణువు అణువునూదహిస్తున్న నా వేదన ఎలాచెప్పను. విశాలి ఎక్కడుంది? అని అడుగుదామనుకున్నాను. కాని ఎలా అడగను. ఏ ముఖంతో?

రామం వెళుతానని లేచాడు. "పద విడిచిపెట్టి వస్తాను" అన్నాను కారు తాళాలు బయటికి తీస్తూ. "కారెందుకులే అయినా ఆ వీధుల్లో నీ కారు పడుతుందో లేదో" మాటల్లో వెటకారానికి మనస్సు చివుక్కుమంది. "పోనీలే పద నడిచేవెళదాము" అన్నాను. ఏవి మాట్లాడాలని అనుకున్నానో అవి తప్ప మిగిలినవన్నీ మాట్లాడుతూరామం దిగిన యిల్లు చేరాము. మేడమీద ఎవరోస్నేహితుడి రూములో వుంటున్నానుఅన్నాడు. రామాన్ని మర్నాడు తప్పకుండా రమ్మనిచెప్పి వెను తిరిగాను.

ఎవరో పాప పరికిణి తొక్కాడుతూ, కాకర పువ్వొత్తులు కాలుస్తున్నది. చూడగానేమా చిట్టి జ్ఞాపకానికొచ్చింది. బ్రతికివుంటే మా చిట్టి యిలా వుండేదా? చూస్తూ నిలుచుండిపోయాను. నా మనసులో బాధ నా ముఖం[illegible] బింబించిందో

తీసుకుపోలేదు, ఒక్క ఆకు పచ్చ చీర తప్ప. ఎక్క డుంది విశాల ? ఏమి చేస్తున్నది. నేను అన్నము తక్కువతింటే కొట్టుకపోయే విశాల, జ్వరం వస్తే రోజుల తరబడి నిద్రాహారాలు లేకుండా నా ప్రక్కన కూర్చొని గంటల వారీగా మందులిస్తూ, వేయి దేము ళ్లకు మొక్కుకొనే విశాల నన్ను విడిచి ఎలా వుండగలిగింది. నా ప్రేమ డబ్బు తెరల క్రింద, హోదా పరదాల క్రింద అణగారిపోతూవుంటే, వెలికితెచ్చి, వెలిగించి వెళ్లిపోయిందా విశాల?

రామాన్ని నేను ఎందు కడగలేకపోయాను విశాల ఎక్కడుందని. రామం దగ్గరకువెళ్లి అడుగు దామనుకున్నానే? అలాటిది రామమే నా దగ్గరకు వచ్చినప్పుడు ఎందుకడగలేదు. నా అహం అడ్డు వచ్చిందా? అయినా యింకెక్కడిది అహం. పోనీ రేపు వచ్చినప్పుడు అడుగుదామనుకొన్నాను. కాని అడుగ గలనా? ఏమో?

కళ్లంబడి నీళ్లు కారుతూంటే అలా కూర్చుండి పోయేను. నాయరొచ్చి నా స్థితిచూసి ఆగిపోయేడు. "ఏం నాయర్" అన్నాను. "భోంచేయలేదని కాఫీ కలిపినాను. త్రాగండి బాబూ పన్నెండయింది పండు కొండి" అని ఆర్డరు జారీచేసి వెళ్లిపోయేడు. పిచ్చినాయర్. నేనంటె ఎంత ఆపేక్ష? కాని నేను పిచ్చివాణ్ణని, మాణిక్యాన్ని చేతులారా జారవిడుచు కొనే మూర్ఖుడనని నాయర్‌కు తెలుసు. విశాల తోటి, యింటి వెలుగు పోయిందని నాయర్ ఉద్దేశం. తలూపి నాయర్‌ని పంపేశాను.

రామం ప్రొద్దున్నేవచ్చేడు. "ఇవాళ సాయంత్రం వూరికి పోతున్నాను. చెప్పి పోదామని వచ్చాను" అన్నాడు. డ్రాయింగ్‌రూము వదిలి మేడమీది గది లోకి తీసుకొచ్చి కూర్చోపెట్టేను విశాలగురించి అడుగుదామని. కాని నా కంఠం రుద్ధమయింది. కళ్లల్లో నయగారా నిలిచింది. మాట్లాడకుండా కూర్చున్నాను. రామమే ఏదో మాట్లాడాడు. మా క్లాస్‌మేట్స్ ఎక్కడున్నారో చెప్పాడు. "నీ ప్రాక్టీసు ఎట్లా వుంది" అన్నాను. "ఏదోలే" అన్నాడు. నా టేబుల్‌మీద పాప పొట్లంచూసి ఏదో అడగ బోయి మానేసేడు. పోతానని లేచాడు రామం. మౌనంగా విడిచిపెట్టవద్దామని లేచాను. "నీవు వుండులే, నేను వేరే పనిమీద వెళుతున్నాను" అని వెళ్లిపోయేడు.

నాయరొచ్చి "బాబూ దీపావళి తలంటు పోసుకోరా" అన్నాడు. విశాల వున్నట్లయితే దీపా వళికి తలంటుపోసుకోకుండా వుంచేదికాదు. అది నాయర్‌కు తెలుసు. ఇవాళ ఆ అలవాటు మానడం యిష్టంలేక తలంటు పోసుకొచ్చి కూర్చున్నాను. దీపావళి అంటే పూర్వ జ్ఞాపకాలువచ్చి మళ్లీ మనస్సు బాధపడింది. మొట్టమొదటి దీపావళినాడు దీపావళి కాంతిలో వెలుగుతున్న మా విశాల ముఖం నా కళ్ల ముందు నిలిచింది. చంటిపాపలా ఎగురుతూ, కాకర పువ్వొత్తులు కాలుస్తూంటే, మా విశాల మొఖంమీద వెలుగు నీడలు దోబూచులాడుతుంటే, దేదీప్యమానంగా వెలుగుతున్న విశాలను చూస్తూ, అలా ఎన్ని గంటలు కూర్చుండి పోలేదు. మళ్లీ అలాటి దీపావళి వస్తుందా! లేక జ్ఞాపకాలు మాత్రం మిగులుతాయా?...నా ఆలోచనలను పాడు చేస్తూ నాయరొచ్చాడు.

"బాబూ ఎవరోపిల్లవాడు మీకు జాబు తెచ్చాడు. రామంబాబు పంపించారంట" రామం యిప్పుడేగదా వెళ్లింది. మళ్లీ జాబు ఏమిటి చెప్మా అనుకొంటూ జాబు విప్పాను.

"బావా" ఆశ్చర్య పోయేను. రామం నన్ను ఎప్పుడూ యిలా సంబోధించలేదు. మళ్లీ వెటకారమా అనిపించింది.కాని రామం వ్రాసిన జాబు యిది. "బావా నిన్న కోర్టులో నీవు నన్ను చూసినప్పుడ నీకు ముఖ్యమయిన కేసుందని నాకు తెలుసు. ఆ కేసు నీకు యెంత ముఖ్యమో కూడా నాకు తెలి యక పోలేదు. అందువల్ల నీవు నా వెంట వచ్చేస్తే నేను ఆశ్చర్యపోయేను. ఇదివరకు మధువేనా అని పించింది. చిట్టి సంగతి జ్ఞాపకంచేసి నిన్ను కలత పరచదలచలేదు. కాని అప్పటి నీ ప్రవర్తనకు యిప్ప టికీ ఎంత భేదం. నీవు యిప్పటికైనా మనుష్యుల విలువలు తెలుసుకొన్నందుకు చాలా సంతోషమేసింది. నిన్న నన్ను విడిచిపెట్టి వచ్చేటప్పుడు పాపతో నీవు మాట్లాడడం నేను మేడమీద గదిలోనుంచి చూసేను. ఆ పాప యిచ్చిన పొట్లం నీవు గుండెల కదుముకొని పోవడమూచూసేను. పాపకు నీవు గొప్పవాడివి,హోదా గల వాడివి అని తెలియదు. నీవు బాధపడుతున్నా వని, నీకు సంతోషం కలిగించాలని ఆ అమాయక హృదయానికి తట్టినట్లుంది. నీవు కావాలంటే ఆ పాపకు ఏమయినా కొనివ్వ గలవు. కాని నిజంగా ఆ పాప బహుమానం విలువ తిరిగి యివ్వగలవా? ఇది నీకు బోధ పడిందనటానికి నిదర్శనం యివ్వాళ నీ గదిలో చూసేను. నీలో పూర్తిగా మార్పు వచ్చిం దని తెలిసింది. విశాల ఈ రోజుకోసరం యెన్ని రోజులనుంచో ఎదురు చూస్తున్నది. ఇవ్వాళ నేను ఎక్స్‌ప్రెస్‌కి వెళుతున్నాను. నీవు నా వెంట వస్తే విశాల దగ్గరకు తీసుకువెళ్తాను. విశాలను నీవు క్షమార్పణ అడగ నక్కరలేదు. నీవు వెళ్లి నిలుచుంటేచాలు విశాల నీ వెంబడి వచ్చేస్తుంది.

ఇట్లు,
రామం."

నా జీవితంలో చీకటి తొలగిపోయి వెలుగు వచ్చే సిందా? కళ్లంబడి నీళ్లు ధారలు కట్టేనయి. నాయ రును పిలిచి ప్రయాణానికి పెట్టె సర్దమన్నాను. ★

---

ఒకానొక పండితుడు మరణ శయ్యామీద ఉండగా ఆతని బంధువులలో ఒకరు "మామా, చిరకాలం జీవించావు. అన్ని కోరికలూ తీరాయి, ఇప్పు డైనా సన్యాసాశ్రమం పుచ్చు కొనరాదా?" అని ప్రశ్నిం చాడు.

ఆ పండితుడు ఆసక్తితో లేచి ఇలా అన్నాడు: "తీసు కొనడనికి నాకు ఏలాంటి అభ్యంతరమూ లేదురా నాయనా.కాని పథ్యంఏమిటి?"

తటవర్తి ప్రసాదరావు(హైద్రాబాదు)

---


నమ్మకమైన
పాతబియ్యం
శ్రీవిజయ
రైస్ కంపెనీలో
లభించును
గవర్నరుపేట, విజయవాడ-2
ఫోన్ నెం.704



మీరు చదువతగ్గవి

జీవిత రహస్యాలు: మీ దాంపత్య సుఖాభివృద్ధికి అనేక గొప్ప రహస్యాలు గల పుస్తకం వెల రూ. 3-50.

యువతి: యువతులను గురించి మీరెప్పుడు కనివిని ఎరుగని అనేకవిధా లవిషయాలమయం. వెల రూ. 3-50

సంతానం: దాంపత్య సుఖా లనుభ వించు మాకూడ, గర్భనిరోధానికి 60 నవీన మార్గాలం. వెల రూ. 3-50.

దేశసేవ ప్రచురణలు
ఏలూరు,ఆంధ్రకు వ్రాసే అసలు ఖరీదుకే వి.పి. ద్వారా మీయింటికి పంపబడును.





జామ్-బక్
పాదముల వాపు నొప్పిని
శమనపర్చి నివారించును

కాళ్లవాపులు, వ్రణములు, కురుపులు, కాలినపుండ్లు విషగాయములు జామ్-బక్ గొప్ప చర్మఔషధం మెంటనే త్వరలో మానును. జామ్-బక్ చర్మం లోకి పోయి, గుణమిచ్చే ఔషధము దీనిలో ఎంత ద్రవ్యాలు మానెలు లేవని గ్యారంటీ చేయబడినది.




అది మందుల వ్యాపారు లందరివద్దను దొరుకును.
సి.ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి.
హోల్ ఏజంట్లు: దాదా & కంపెనీ,
86, సైనప్ప నాయక వీధి, మద్రాసు-1